

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 17 అక్టోబర్ 2025 7 పేజీలు





# "రిజర్వేషన్‌లు" తారుమారయ్యే అవకాశం..??




## - ఆశావహులలో చిగురిస్తున్న ఆశలు...

సూర్య- నవీపేట్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేస్తూ రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం పంపింది. ఆ ఫైలు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా జీవోను జారీ చేసి ఆ జీవో ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో గత పది సంవత్సరాలుగా ప్రజల కోసం శ్రమిస్తూ, పార్టీ కోసం పని చేసిన చాలా మంది ఆశావహులకు కలిసి రాలేదు. తమకు కాకపోయినా భార్య లేదా తల్లిని పోటీకి దింపాలి అనుకునే వారికి భంగపాటు ఎదురవడంతో పోటీపై ఆశలు వదులుకున్నారు. 2లో

# నూతన ఓటర్లకు సకాలంలో గుర్తింపు కార్డులు

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర అధికారులతో కలిసి సీఈఓ సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను చేరవేయాలని సూచించారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, ఏఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.






# అంగన్వాడీ టీచర్‌ను విధుల నుంచి తొలగింపు

## - అంగట్లో అంగన్వాడి కోడి గుడ్లు శీర్షిక ఎఫెక్ట్

## - ఈ నెల 13 న అంగన్వాడి టీచర్‌ను విచారించిన సిడిపిఓ స్వర్ణలత

## - కిరాణా దుకాణ యజమానికి కోడిగుడ్లు ఇచ్చిన అంగన్వాడీ టీచర్‌కు మెమో జారీ

సూర్య కమ్మర్ పల్లి

ఈనెల 13న సూర్య దినపత్రికలో జిల్లా సంచికలో ప్రచూరితమైన కథనం.అంగట్లో అంగన్వాడి కోడి గుడ్లు. ఈ కథనంపై రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్‌పై చర్యలను బుధవారం చేపట్టింది .మహిళ, శిశు,దివ్యాంగులలో, వయోవృద్ధుల శాఖ, సంచాలకుల ఆదేశాల మేరకు సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం (మిగతా 2లో)

సూర్య ఎఫెక్ట్



# కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతుంది



## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

నిజామాబాద్ అర్బన్, నగర కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల భాగంగా బ్లాక్ A, బ్లాక్ B ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ (మిగతా 2లో)

# "రిజర్వేషన్" తారుమారు మాయ్యే అవకాశం...

**సూర్య- నవీపేట్**

రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రకటించడంతో చాలామంది ఆశవహులు రిజర్వేషన్ లు అనుకూలంగా రాక నిరాశ చెందారు. తవ ఎకు అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందని ఆశతో ఖర్చు చేసి రిజర్వేషన్ తారుమారు కావడంతో తమ సన్నిహితుల వద్ద తమ గోడు వెలిబుచ్చుకుని బాధపడ్డవారు లేకపోలేదు. మేము పోటీ చేయకూడదు అనే ఉద్దేశంతో అధికార పార్టీ ప్రధాన నాయకులు రిజర్వేషన్ లను తమకు అనుకూలంగా మలుచుకున్నారు అనేవారు లేకపోలేదు. కొందరైతే ఓటర్లను కూడగట్టుకునేందుకు గణేష్ నవరాత్రులలో భారీగా ఖర్చు చేసి ఆకట్టుకున్నారు. చిన్న గ్రామ పంచాయతీల నుంచి మేజర్ గ్రామపంచాయతీల వరకు రిజర్వేషన్ లను ఆశించిన ఆశవహులు భారీగానే ఖర్చులు పెట్టి బాధపడుతూ నిరాశ చెందారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ను హైకోర్టు, సుప్రీం కోర్టు కొట్టి వేయడంతో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ లపై స్పష్టత ఏర్పడింది. ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్ లు మినహా బీసీ రిజర్వేషన్ లలో భారీగా తారుమారయ్యే అవకాశమున్నందున మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల పై ఆశావహులు ఆశలు పెంచు కుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ లను సుప్రీంకోర్టు కొట్టి వేయడంతో ఆశావహులలో ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గతంలో మాదిరిగా 50 శాతానికి మించకుండా బీసీలకు 22.79 శాతం, ఎస్సీలకు 20.53 శాతం అలాగే ఎస్టీలకు 6.68 శాతం ఉండేలా జాబితాను సిద్ధం చేసి వెళ్లాల్సి వస్తుంది. అలా వెళ్లాల్సి వస్తే దాదాపు 19.21 శాతం ఓసి జనరల్ రిజర్వేషన్ కు మారే అవకాశాలు ఉన్నందున ఇప్పుడైనా కలిసి వస్తుందేమో అని ఆశావహులు సంతోషపడుతున్నారు. బీసీలకు కేటాయించిన స్థానాలలో మార్పులు జరగనుండగా. ఓసి జనరల్ కోటాలో మార్పులు వచ్చే అవకాశాలు ఉండడంతో ఆశావహులు ఆశల పల్లకిలో ప్రయాణిస్తూ మరొకసారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం లి"తెలంగాణ రైజింగ్ విజన్ - 2047"లి అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు



అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, QR కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు http//www.telangana.gov.in/telanganaris-ing%/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

# మునిపల్లి గ్రామ అభివృద్ధికి రూ.2 కోట్ల 29 లక్షల నిధులు మంజూరు

## - మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి

## - కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం - బీసీ 42 శాతం రిజర్వేషన్‌కు బిజెపి, బిఆర్ఎస్ వ్యతిరేకం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్‌పల్లి మండలంలోని ఆర్గుల్, మునిపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు, గ్రామ అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల 29 లక్షల నిధులను మంజూరు చేశామని తెలిపారు. మునిపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.2400గా నిర్ణయించిందని, ఈ



కేంద్రాల ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా శక్తి క్యాంటీన్ వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా ఉంటోందని చెప్పారు. బీసీ 42 శాతం రిజర్వేషన్‌కు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వ్యతిరేకంగా ఉన్నాయని, శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కు, కేంద్రానికి పంపిన బిల్లు బిజెపి, బిఆర్ఎస్ ఎంపీలు అడ్డుకుంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కొనసాగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇంది రమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల కలలు నిజమవుతున్నాయని చెప్పారు. మన నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మునిపల్లి గ్రామంలో మహిళా భవన్, లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, అర్గుల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న సాయి రెడ్డి, యూత్ నాయకుడు వినోద్, తహసీల్దార్ కిరణ్మయి, సంఘ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ది రామేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

## - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు. గురువారం ఆలయ పునర్నిర్మాణ నూతన కమిటీ సభ్యులకు ప్రభుత్వం అందజేసిన ఆర్డర్ కాపీని సభ్యులకు ఇచ్చారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే విధంగా కృషి చేయాలని, గత పాలకుల కారణంగా సిద్ది రామేశ్వర ఆలయం నిర్లక్ష్యానికి గురైందని, నూతన పాలకవర్గ సభ్యులు భక్తి భావంతో పనిచేసే ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు తాటిపాముల లింబాద్రి, అందె దయాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, నారాయణ, కార్తీక్, సంతోష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, నాయకులు మహిపాల్ రెడ్డి, నీల ఆంజనేయులు, నర్మాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్‌ను విధుల నుంచి తొలగింపు

*(మొదటి పేజీ తరువాయి)*

(భీంగల్ ప్రాజెక్ట్ సిడిపిఓ) అధికారిని స్వర్ణలత అంగన్వాడి కేంద్రం కోడు నెంబర్ 1803168 అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ టీచర్‌ను విచారణ చేపట్టారు. ఈ విచారణలో మండల కేంద్రానికి చెందిన అంగన్వాడీ టీచర్ బాలామణి అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులు కానీ వారికి 09-10-2025 న 10 గుడ్లను ఇచ్చినట్లు తెలిపారు. సెప్టెంబర్ నెల 2025 లో రెండవ విడతలో ఇచ్చిన గుడ్లను ఇచ్చినట్టు రుజువైందని తెలిపారు. కమ్మర్ పల్లికి చెందిన సాయమ్మ కు 10 గుడ్లను ఇవ్వగా తన కిరాణ దుకాణం ద్వారా విక్రయించినట్లు తేలిందని తెలిపారు. అంగన్వాడి టీచర్ బాలమని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినట్టు తేలిందని... దీంతో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం..జి.ఓ ఎం ఎస్ నెంబర్ 14, తేదీ 23 - 05 - 2015 ప్రకారం అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న బాలమణి నీ వీధుల నుంచి తొలగించేందుకు ప్రతిపాదనలు పంపించారు. జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ విషయంపై జిల్లా సంక్షేమ అధికారినీ షేక్ రసూల్ బి ఈనెల 14న నివేదికను సమర్పించారు. ఈ విచారణలో నిర్ధారణమైన అంశాలపై జిల్లా పరిపాలన అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు పోషణ కోసం అందించే ఆహార పదార్థాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని అధికారులు స్పందించారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతుంది

*(మొదటి పేజీ తరువాయి)*

పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. పార్టీ కోసం శ్రమించి కష్టపడి విధేయతగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇందులో భాగంగానే నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం నిజామాబాదు అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిజామాబాద్ పట్టణంలోని హరిత హోటల్‌లో నిర్వహించారు. ఏఐసిసి అబ్జర్వర్ రిజ్వాన్ అర్షద్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , నిజామాబాద్ పట్టణ ఇంచార్జ్ ఎమ్మెల్సీ వెంకట్ బాల్మూర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రవి బాబు, పాల్గొన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘా అధ్యక్షులుతో డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ల తోసమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. అధ్యక్ష పదవి కోరుకునే వారి ద్వారా దరఖాస్తులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని 14 సంవత్సరాలుగా ఎలాంటి ప్రలోభాలకు బెదిరింపులకు భయపడకుండా ముందుకు నడిపించిన కేశ వేణు కు అభినందనలు తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత, మహిళలు, అన్నగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుంది అని చెప్పారు. ఏఐసిసి అబ్జర్వర్ రిజ్వాన్ ఆర్షద్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వంలో కులమతాలను రెచ్చగొడుతూ ఒక నాలుగు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుంది. ఆధాని అంబానీల చేతిలో ప్రభుత్వం నడిపించే రిమోట్ ఉంటుంది. రాబోయే రోజుల్లో కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది పేద ప్రజలకు కావలసింది చేస్తుంది. పార్టీని అట్టడుగు స్థాయి నుండి పునర్ నిర్మిస్తున్నాం. పట్టణం మరియు జిల్లాలోని ప్రతి నియోజకవర్గము తాలూకా, మునిసిపాలిటీ మరియు మునిసిపల్ వార్డులను సందర్శించి, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించి, కొత్త స్థానిక నాయకులను నియమిస్తారు. యువకులు, విద్యావంతులు మరియు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం మా పర్యటన తర్వాత, నియామకాలను ఖరారు చేయడానికి జాతీయ మరియు రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయి. రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.

# 18న బిసి రాష్ట్ర బంద్ కు బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు

**సూర్య ఇందూర్**

.బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ( బి డి ఎస్ ఎఫ్ ) జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంజయ్ తల్లారే మాట్లాడుతూ ఏదైతే ఈనెల 18న బీసీ బంద్ ఉందో దానికి బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైతే బీసీలకు రావాల్సిన వాట ఉందో అది ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని అని అన్నారు. 42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ చేర్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 18 బిసి రాష్ట్ర బంద్ కు మద్దతుగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్ అమలు చేయడానికి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ చేర్చే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాల ప్రజలు బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు 18 బిసి రాష్ట్ర బంద్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ చేర్చే భాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనని సంజయ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్లను



ప్రకటించినప్పుడు అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లు ఇప్పుడు 9వ జీవో పై హైకోర్టు స్టే ఇవ్వడంతో మాట మార్చి మొత్తం నెపం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నించడం భావ్యం కాదన్నారు. 18 బిసి రాష్ట్ర బంద్ కు ఎస్సీ ఎస్టీ మత మైనారిటీలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉదయ్, రాకేష్,నరేందర్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాలలో "క్యాంపస్ ఎకో బజార్ - 2025,స్వదేశీ దీపావళి" కార్యక్రమం

**సూర్య ఇందూర్**



.నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో గురువారం "ఏకో క్లబ్" ఆధ్వర్యంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (NGC), మరియు పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం సహకారంతో "క్యాంపస్ ఎకో బజార్ - 2025, స్వదేశీ దీపావళి" ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు వివిధ రకాల ఆరోగ్యకారణమైన ఆహార పదార్థాలు స్వయంగా తయారు చేసి,కొత్త రుచులను పరిచయం చేశారని, ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను ప్రచారం చేయడం నిమిత్తంగా తక్కువ ధరలకు అమ్మకానికి స్టాల్స్ ఏర్పాటు చేశారని వివరించారు.దీనివల్ల విద్యార్థులకు వస్తువుల అమ్మకం, మార్కెటింగ్ ప్రణాళిక, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు,స్టాళ్ల ఏర్పాటు,సుంద రీకరణ, పర్యావరణ స్నేహ పూర్వక ఉత్పత్తులు,సేవలను ప్రచారంచేయడానికి ఈ కార్యక్రమం ఉప యోగపడుతుందని వివరించారు.ఎకో క్లబ్ సమన్వ యకర్త టి. నరేశ్ కుమార్ మాట్లాడుతూ... ఉత్తమ ప్రతిభ, నైపుణ్యాలు చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం,కళాశాల జిల్లా ఎకో క్లబ్ సమన్వ యకర్త, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం,ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ రాజేష్, పి.ఆర్.ఓ. దండుస్వామి, అధ్యాపకులు వినయ్ కుమార్, రామస్వా మి, జయప్రసాద్, వేణుగోపాల్,రమేష్ గౌడ్,ఎకో క్లబ్ సభ్యులు,రాహుల్, తాబ్సుం ,మోబినోద్దీన్, బాలామణి,సుమన్, రజిత,రంజిత్, ప్రియాంక, భోజ దాస్, ఏ.ఓ.రామ్ కిషన్, సూరిండెంట్ ఉదయ భాస్కర్,కార్యాలయ ఉద్యోగు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ సిపి కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

**సూర్య ఇందూర్**



రాష్ట్ర ప్రభుత్వం పై సీఎం రేవంత్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్టుగా పోస్టు పెట్టడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సిపి కార్యాలయం వద్దకు చేరుకొని కేటీఆర్ డౌన్డౌన్ వద్దకు చేరుకొని కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య వాగ్వివాదం చోటుచేసు కుంది. ఆందోళన చేస్తున్న కార్యకర్తలను అక్కడ బందోబస్తు చేస్తున్న పోలీ సులు సమీప పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ పోస్ట్ పెట్టడాన్ని తీవ్రంగా ఖండించా రు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీపీకి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన వారి లో రామ్మూర్తి గోపి బల్మూరి వెంకట్ తో పాటు గడుగు గంగాధర్, మానాల మోహన్ రెడ్డి,తాహెబ్ బిన్ హందన్, మోహన్ రెడ్డి,నూడా ఛైర్మెన్ కేశ వేణు ,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ తాహెర్ బిన్ హందన్,జివి రామకృష్ణ,రామ్మూర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం బీసీలకు ఇవ్వాలి

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శివరాములు డిమాండ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా బీసీ కులానికి చెందిన వ్యక్తికే ఇవ్వాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు డిమాండ్ చేశారు.బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న బీసీ కుల బాంధవులకే కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ కుల బాంధవులు కోరుకుంటున్నారు. అందుకు నిదర్శనంగా బీసీ కామారెడ్డి లో 42% డిక్లరేషన్ రాహుల్ గాంధీ మరియు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామారెడ్డి లో ప్రకటించినారు. దానిని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను బీసీలకు ఇచ్చి న్యాయం చేస్తారని బీసీనాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ నాయకులుమాట్లాడుతూ బిసి కుల బాంధవులకు ఆంగ్లేయుల పాలన నుండి ఇప్పటివరకు బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీలు కులాలు వేరైనా వారి రక్తము ఒకటే కాబట్టి బీసీ కులాల పట్ల అభిమానం చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా కామారెడ్డి జిల్లాకు న్యాయం జరుగుతుందని మేము బీసీ కులాల తరఫునకోరుకుంటున్నాం. కామారెడ్డి జిల్లాకు పిసిసి అధ్యక్షులు మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ మమ్మద్ అలీ షబ్బీర్ చొరవ తీసుకొని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు బీసీలకే పట్టణ స్థానికులకే అవకాశం కల్పించాలని బీసీ కులాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్లు పట్టుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం రాజీవ్ నగర్ తాండగుట్టలో అక్రమంగా మొరం తరలిస్తున్న నాలుగు టిప్పర్లను పట్టుకొని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్పజెప్పినట్టు ఎమ్మార్వో విటల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రూరల్ మచ్చుందర్ రెడ్డిని చరవాణి ద్వారా వివరణ కోరగా మూడు టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు సమాధానం ఇచ్చారు.

## నోడల్ బాధ్యతలపై ఉపాధ్యాయులు హర్షం

**సూర్య బాన్సువాడ రూరల్**



ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను నోడల్ ఆఫీసర్‌గా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లకు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోకు విద్యాశాఖాధి కారులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గ్రీన్ బ్యాడ్జిలు ధరించి తెలంగాణ ప్రభు త్వానికి మద్దతు ప్రకటించారు.ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ, నోడల్ ఆఫీసర్ బాధ్యత ల ను ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల కు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోని ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం స్వాగతిస్తోందన్నారు. అదేవి ధంగా నెలకు ఒకసారి నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాల బాధ్యతలను కూడా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకే అప్పగించాలన్నారు ఇదే స్ఫూర్తి తో రాబోయే రోజుల్లో ఎస్ జి టి ఉపాధ్యా యులు ఐక్యంగా ఉద్యమించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధించుకునేందుకు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు సాయిరాం, చైతన్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మండల పశు వైద్యాధికారి సంతోష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచనలు చేస్తూ గాలికుంటు నివారణ వ్యాధి లక్షణాలలో నోటిలో నుండి చొంగ కారడం, నాలుక పగలడం, కాలు గిట్టల మధ్య పుండ్లు ,అనే లక్షణాలు కనబడతాయని కాబట్టి రైతులు ముందస్తుగా టీకాలు వేసుకొని పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ మరియు గ్రామ రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పి సురేష్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గంగాధర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ దయానంద్, గోపాలమిత్ర జావిద్, తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం వారి ఆధ్వర్యంలో 2025 2026 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి నట్లు సొసైటీ సీఈవో కృష్ణ తెలిపారు. ఇట్టి కేంద్రాన్ని డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి గిట్ట బాటు ధర కల్పిస్తుందని ఎవ్వరు కూడా దళారులకు అమ్ముకోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ప్రతి సొసైటీ పరిధిలో త్వరలో ప్రారంభమవుతాయని రైతులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ బైరి శ్రీధర్ డైరెక్టర్లు రైతులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు అంతంపల్లిలో విండో మహాజన సభ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో 60వ మహాజన సభ నేడు శుక్రవారం సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని, సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి చెప్పారు. గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మహాజనసభలో సొసైటీ ఆదాయ ఖర్చులను వివరించడం జరుగుతుందని, సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు సంబంధించిన తీసుకుంటున్న చర్యలను వివరించడం జరుగుతుందని, అలాగే మహాజనసభలో పలు తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. సొసైటీ పరిధిలోని లక్ష్మీదేవిని పల్లి, అంతంపల్లి గ్రామాల రైతులు సకాలంలో మహాజన సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యా వనరుల అధికారి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించే ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో మౌలిక వసతులను ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తమకు చక్కటి బోధన చేస్తున్నారని విద్యార్థులు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. మధ్యాహ్న భోజనం విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

# అట్టాసంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఈకో బజార్

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో గురువారం పర్యావరణ అవగాహన పెంపొందించే లక్ష్యంతో క్యాంపస్ ఈకో బజార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. విద్యార్థులు స్టాల్ ను ఏర్పాటు చేసి పర్యావరణహిత పదార్థాలతో తయారుచేసిన వస్తువులను, పదార్థాలను అమ్మకానికి ఉంచారు. వీటిలో ముఖ్యంగా పిండి,మట్టితో తయారు చేసిన ప్రమిదలు, దూది వత్తులు, ఆకులతో తయారుచేసిన విస్తర్లు, కప్పులు, అరటి కాండంతో తయారుచేసిన విస్తరు,వంట పాత్రలు, కొబ్బరి పీచు, కాగితపు పెన్నులు, హస్తకళలు, విత్తనాలతో మిళితమైన పెన్నులు,అలంకరణ వస్తువులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్ట్ (ఆహార ప్రదర్శన ) వివిధ



రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసే ప్రదర్శించి అమ్మకానికి ఉంచి స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించే అనుభవాన్ని పొందారు.పర్యావరణహిత వస్తువుల ప్రదర్శనతో విద్యార్థులు అధ్యాపకులు ప్రతి స్టాల్ ను స్వయంగా దర్శించి కొనుగోలు చేసి విద్యార్థులను ఉత్తేజపరిచారు. సూచి, శుభ్రత, అలంకరణ, మార్కెటింగ్ నైపుణ్యాలు, వస్తువు అమ్మకం తదితర ఆధారంగా న్యాయ నిర్ణయతలు ఉత్తమమైన మొదటి మూడు స్టాల్స్ ను ఎంపిక చేసి బహుమతులు ప్రకటించారు. ఈకో బజార్లో పర్యావరణ, స్నేహపూర్వక ఉత్పత్తులు మరియు సేవలు ప్రదర్శించినందుకు గాను విద్యార్థు లను ,అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.విశ్వ ప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ అంకం జయ ప్రకాష్, ఈకో క్యాంపస్ బజార్ కన్వీనర్ డాక్టర్ దినకర్ చిన్న, కళాశాల ఏవో జగన్, ఉమా రాణి,ఆచార్యులు డాక్టర్ ఏ సుధాకర్, శ్రీవల్లి, మానస, రాజశ్రీ, శారద, డాక్టర్ గణేష్, ఎన్ రాములు, డాక్టర్ జి శ్రీనివాసరావు, రాజేందర్ శ్రీనివాస్,రాజ్ గంభీరావు, చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్,స్వాతి, ఫర్విన్ ఫాతిమా, వెన్నెల, శ్రీలత, హజార్ ఆఫీస్ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన

## -ఎస్సై శైలేందర్

**సూర్య బాల్కొండ**

బాల్కొండ పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ఎస్ హెచ్ ఓ శైలేందర్ మరియు వారి యొక్క పోలీస్ బృందం ఆధ్వర్యంలో ఓపెన్‌హౌజ్ నిర్వహిం చారు. పోలీసుల విధులు, ఆయుధాల ఉపయోగం, రికార్డుల నమోదుపై వివరించారు. పోలీస్ విధులపై ఎస్సై కే శైలేందర్ బాల్కొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ, కస్తూరిబా బాలికల విద్యాలయం బాల్కొండ, మైనార్టీ గురుకుల పాఠశాల బాల్కొండ తదితర పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్ సందర్శన అనేది ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు పోలీసుల పనితీరు, ఉపయోగించే సాంకేతికతలు, మరియు ప్రజలకు అందించే సేవలు గురించి అవగాహన కల్పించే కార్యక్రమం. ఈ కార్యక్రమాలలో, పోలీసులు రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, కమాండ్



కంట్రోల్ రూమ్, ఆయుధాలు, మరియు సైబర్ నేరాలు వంటి అంశాలపై సమాచారం అందించారు కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం పోలీసుల రోజువారీ విధులు, భద్రతా చర్యలు, మరియు సాంకేతిక పరిజ్ఞానం గురించి ప్రజలకు తెలియజేయడం. డయల్ 100, షీ టీమ్స్, మరియు సైబర్ నేరాల నివారణ వంటి వాటిపై అవగాహన కల్పించడం. ప్రజలు పోలీసులతో నేరుగా మాట్లాడేందుకు మరియు వారి సందేహాలను నివృత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించడం. కార్యక్రమాలలో భాగంగా జరిగే అంశాలు రిసెప్షన్, స్టేషన్ రైటర్ పనితీరు, మరియు కేసు డైరీ వంటి అంశాలను వివరిస్తారు. కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, మరియు వీ హెచ్ఎఫ్ సెట్ల వంటి పరికరాలను పోలీసులు ఉపయోగించే ఆయుధాలు మరియు వాటిని ఎలా భద్రపరుస్తారు అనే దాని గురించి క్లుప్తంగా వివరించారు అంతేగాకుండామైనర్ డ్రైవింగ్, మోటార్ వాహనాల చట్టాలు, మరియు ఇతర బందోబస్తు పద్ధతుల గురించి తెలియ చేశారు విద్యార్థులు నేరుగా ఎస్ఐ వంటి అధికారులతో మాట్లాడి ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, వేల్పూర్ శ్రీనివాస్, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ భవాని, అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ బ్రాంచ్లో అంగరంగ వైభవంగా దీపావళి పండుగ సంబరాలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




దీపావళి పండుగ విశిష్టతను కొంపల్లి జోన్ ఏజీఎం కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా ఆనందోత్సాహాలతో సమైక్యంగా జరుపుకునే పండుగ దీపావళి అని తెలియజేశారు. అంతేకాకుండా చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్స్ నాగమణి మరియు చందు విద్యార్థులతో పండుగల యొక్క గొప్పతనాన్ని వివరించారు. అంతేకాకుండా రామాయణం ద్వారా శ్రీకృష్ణుడు మరియు సత్యభామతో కలిసి నరకాసురుని సంహరించిన ఘట్టాన్ని కళ్ళకు కట్టినట్లుగా అద్భుతమైన నాటికను చిన్నారుల ద్వారా ప్రదర్శించిన తీరు చాలా అద్భుతం. విద్యార్థులు చెట్లు, జంతువులు మరియు పక్షుల వేషధారణలతో వచ్చి బాణసంచాలు కాల్చడం వల్ల పర్యావరణానికి జరిగే నష్టాలను వివరించి ప్రతి ఒక్కరూ లిలిఎకో ఫ్రెండ్లీ దీపావళిలి పండుగను జరుపుకోవాలన్నారు. ఈ దీపావళి వేడుకలో హై స్కూల్ జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ రవి,ప్రైమరీ జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, పాఠశాల డీన్ గోవింద్, ప్రైమరీ ఇంచార్జ్ వాసవి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయ, ఐపీఎల్ ఇన్చార్జి సీతారాం, ఎం పి ఎల్ ఇన్చార్జి సందీప్, ఐకాన్ ఇన్చార్జి రాములు, సి బ్యాచ్ ఇంచార్జి బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని దీపావళి సంబరాలు ముందస్తుగా జరుపుకున్నారు.

## సీపీఆర్ పై అవగాహన అవసరం

### - డా. అరవింద్

**సూర్య- నవీపేట్**

ఆకస్మిక కార్డియాక్ గురైన వ్యక్తులకు సకాలంలో సిపిఆర్ చేసి ప్రాణాలు రక్షించవచ్చని, సిపిఆర్ పై ప్రతి ఒక్కరి కి అవగాహన అవసరమని డాక్టర్ అరవింద్ అన్నారు.కార్డియో




పల్మనరీ రీససిటేషన్ అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో వైద్య నిపుణులు డా. అరవింద్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు సీపీఆర్ ప్రాధాన్యం, ఆచరణల గురించి వివరించారు. ఈనెల 17 వరకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు గుండె కొట్టుకోవడం ఆగిపోతుందని, అటువంటి సమయంలో సీపీఆర్ చేయడం ద్వారా వ్యక్తి ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్ నేర్చుకోవడం వలన సమాజ ఆరోగ్య భద్రతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ప్రాక్టికల్ డెమో సీపీఆర్ చేసే పద్ధతిని విద్యార్థులకు చూపించారు. హార్ట్ స్ట్రోక్, హార్ట్ ఎటాక్ లక్షణాలు, తక్షణ చర్యలు మరియు అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. విద్యార్థులు అడిగిన గుండె సంబంధిత ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు ఇచ్చి వారిలో వైద్య అవగాహనను పెంపొందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా, భావం, అత్యవసర సమయంలో తీసుకోవలసిన చర్యలను పెంపొందిస్తాయని కరెస్పాండెంట్ హన్మాండ్లు అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకు యాదవ మహాసభ సంపూర్ణ మద్దతు

**సూర్య కామారెడ్డి టౌన్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ సాధించుకోవడానికి, ఈ నెల 18న జరగనున్న బీసీ బంధు కార్యక్రమానికి ఆఖిల భారత యాదవ మహాసభ కామారెడ్డి జిల్లా శాఖ పూర్తి మద్దతు ప్రకటించింది. జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అర్కల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, బీసీ జేఏసీతో కలిసి రిజర్వేషన్ సాధించే వరకు నిరంతరంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బీసీ బంధుకు వ్యాపార వర్గాలు సహా ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్.మల్లేష్ యాదవ్, పి.జగదీష్ యాదవ్, లింగం యాదవ్, అశోక్ యాదవ్, కంబాల ప్రభాకర్ యాదవ్, చి.మల్లేష్ యాదవ్, రమేష్ యాదవ్, దేవరాజు యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మి దేవాలయ నిర్మాణానికి పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలాగోని రాజ గౌడ్ 21 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా రాజా గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవకుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి సూచనల మేరకు ఆలయానికి తనవంతుగా విరాళాన్ని అందిం చానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు, సొసైటీ వైస్ చైర్మన్ గుడిసె విట్టల్, నాయకులు తిరుమల్ స్వామి, మన్నే రాములు,కృష్ణ హరి, మంద రాములు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## 19,20 తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**సూర్య కామారెడ్డి టౌన్**

సిహెచ్ శ్రీనివాస్ స్మారక జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఈ నెల 19,20 తేదీల్లో కామారెడ్డిలో నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు సిహెచ్ రాజు, గడీల భాస్కర్‌లు తెలిపారు. గెలుపొందిన జట్లకు కప్ తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేస్తామన్నారు. ప్రథమ బహుమతిగా రూ.20వేల నగదు, ద్వితీయ బహుమ తిగా రూ.10వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు అందిస్తామన్నారు. క్రీడాకారులకు రెండు రోజుల పాటు ఉచిత సౌకర్యాలు కల్పిస్తామని, వివరాలకు 99892 15251, 94400 37833 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఇజ్రాయిల్ లో వేల్పూర్ మండల వాసి మృతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరడీ బొర్రయ్య (55) ఈనెల 11వ తేదీన ఇజ్రాయిల్ దేశంలో లో గుండెపోటుకు గురయ్యాడని వెను వెంటనే అక్కడ ఉన్న తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వెంకటాపూర్ గ్రామస్తులు తెలిపారు. ఆయనకు భార్య సృజన ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. నీరడి బోర్రయ్య మరణంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. మృతదేహాన్ని తీసుకురావడానికి వారం రోజుల సమయం పడుతుందని గ్రామస్తులు తెలిపారు.

## ప్రీ ప్రైమరీతో అంగన్వాడీలకు అన్యాయం

**సూర్య- నవీపేట్**



ప్రీ ప్రైమరీ స్కూలు పేరుతో అంగన్వాడీలకు అన్యాయం చేయొద్దని అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్షురాలు శివరాజమ్మ అన్నారు. సిఐటీయు ఆధ్వర్యంలో గురువారం మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకొచ్చి అంగన్వాడీలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ప్రీ ప్రైమరీ స్కూల్ పేరుతో పేద పిల్లలకు పౌష్టికాహారం అందకుండా చేస్తుందని మండిపడ్డారు. నాలుగేళ్ల పిల్లలను అంగన్వాడీలకే పంపించే ఈ విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడి పేద పిల్లలకు రక్షణగా అంగన్వాడి వ్యవస్థను కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, సిఐటీయు నాయకులు నన్నేసాబ్, నాయక్ వాడి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు మాధవి, గోదావరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీలోకి వచ్చిన మైనార్టీ సోదరులను ఎప్పటికీ మర్చిపోము

**- బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా**

**సూర్య ఇందూర్**

టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా, కష్ట సమయంలో తాము ఉన్నామంటూ 30వ డివిజన్ కు చెందిన మైనార్టీ నాయకులు మతిన్ ఆధ్వర్య ంలో సుమారు 200 మంది మైనార్టీ యువకులు మాజీ అర్బన్ ఎమ్మెల్యే ది సుమారు 200 మంది మైనార్టీ యువకులు మాజీ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా మాట్లాడుతూ. తమ పార్టీ అధికారంలో లేకున్నా కష్టకాలంలో తామున్నామంటూ పార్టీకి అండగా నిలిచిన మైనార్టీ నాయకులను పార్టీ ఎప్పటికీ మర్చిపోదని ఆయన అన్నారు. పదేళ్లపా టు పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పార్టీ వెంట నడిచిన వారు అధికార దాహంతో ఇతర పార్టీలో చేరిన వారు తన దృష్టిలో గాడిదలతో సమానమని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డా రు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అర్బన్



నియోజకవర్గం స్వర్ణ భూమిని తలపించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికార ంలోకి రాగానే అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడ్డదని ఆయన విమర్శించారు.స్థానిక అర్బన్ బిజెపి ఎమ్మెల్యే తన చేతిలో ఏమీ లేదని రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తేనే తాను ఏమైనా చేయొచ్చని చేతులెత్తేసారని,ఇక అర్బన్ నియోజక వర్గంలో ఉన్న కాంగ్రెస్ బడా నేతలుగా చెప్పుకునే నేతలు తమ స్వలాభం కోసం అధికా రాల కోసం నామినేటెడ్ పోస్టుల పోస్టులు పెట్టారే కానీ ప్రజలకు ఏం అవసరమో అవి చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైం దని విమర్శించారు. ఎవరికి తాగడానికి కనీసం నీరు కూడా సరైన సమయంలో అందివ్వని దౌర్భాగ్యమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇక తన హయాంలో నగరం మొత్తం వీధి దీపాలతో వెలిగేవని ఇప్పుడు వీధి దీపాలు ఒక ప్రాంతంలో వస్తే ఇంకో ప్రాంతంలో రాని పరిస్థితి నెలకొం దని ఆయన విమర్శించారు. ఇప్పుడు ఏమీ ఎన్నికలు లేకున్నా గాని పార్టీలోకి వచ్చిన వారిని పార్టీ కనురెప్పల చూసుకుంటుందని ఆయన అన్నారు. వచ్చేది మన పార్టీ నేనాని ఎవరు ఆందోళన నిరాశకు గురవద్దని ఆయన పేర్కొన్నా రు.పార్టీలో నూతనంగా వచ్చిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ కార్పొరేటర్ పార్టీ సీనియర్ నాయకులు దండు శేఖర్,మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా "ఫుడ్ పెస్ట్"

**సూర్య కామారెడ్డి టౌన్**



స్థానిక ఆర్కే డిగ్రీ కళాశాలలో గురువారం రోజున ఘనంగా ఫుడ్ ఫెస్ట్ ప్రోగ్రాము నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 16, ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఫుడ్ ఫెస్ట్ ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారు రావడం జరిగింది ఈ సందర్భంగా గౌరవనీయులు ఎమ్మెల్యే మాట్లాడు తూ విద్యార్థులు తమ సృజనాత్మకతను మరియు నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, ప్రాంతీయ వంటకాల వైవిధ్యాన్ని చూపించారని తెలిపారు. అలాగే వారు విద్యార్థులతో మాట్లాడుతూ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని మరియు మన సంస్కృతిని ప్రతిబింబించేలా మంచి నడవడిని అలవరచుకోవాలని తెలిపారు.విద్యార్థులు ఈ ఫుడ్ పెస్ట్ లో పాల్గొని వివిధ రకాల వంటకా లను చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు మరియు యువత ఉన్నత ఆశయాలతో8 పనిచేసి భావిభారత అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆహార ము ఎప్పుడు వృథా చేయకూడదని, వీలైనంతవరకు పేదలకు ఆహారము అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ తాటిపల్లి వెంకట రమణా రెడ్డి కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ,యూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యావర్ధిని , టి యు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేట ర్ అపర్ణ , TU సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్, డా॥ జవేరియా, డా॥నాగరాజు , చైర్మన్ భాస్కర్ రావు, డీన్ నవీన్ కుమార్, కో ఆర్డినేటర్ దత్తాత్రి, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్ మరియు వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

**- పశు వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరి గా వేయించుకోవాలని మండల పశు వైద్యా ధికారి డాక్టర్ రవి కుమార్ కోరారు. గురువారం మండలంలోని తాండూర్, అక్కంపల్లి, కిచ్చన్నపేట్, గ్రామాల్లో గేదెలకు126, తెల్ల పశువులకు 158, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు వైద్యా ధికారి డాక్టర్ రవి కుమార్, తెలిపా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గాలికుంటు వ్యాధి సోకిన పశు వుల్లో నోటిలో, కాళ్ల గిట్టల్లో పుండ్లు పడడం, నోటి నుండి చొంగ కారడ ం,పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు.పశువులున్న ప్రతి రైతు ఈ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహా లు తీసుకుంటే పశువులను రక్షించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం లో విఏఎస్ డాక్టర్ దివ్య,విఏఎస్ విజయ,విఏ ఘౌస్,ఓఎస్ జయరాజ్ ఓఎస్ గంగారాం, ఓఎస్ శ్రీహరి,మైత్రి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ ఏర్పాటుకి సంబంధించిన సమావేశం

**సూర్య ఇందూర్**



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ కార్యవర్గం సమావేశమైంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవం ఈ నెల 29న ఏర్పాటు చేయ్యాలని కార్యవర్గం నిర్ణయిం చింది. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లోకి మరియు యువత లోకి తీసుకెళ్ళడానికి ఈ కార్యక్ర మం ఎంతగానో దోహదపడుతుం దని అన్నారు తమ సంస్థ 14 సంవత్స రాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సేవా సంస్థ గా అందరి ఆదరాభిమానాలు సంపాది ంచుకుందని అన్నారు మరిన్ని సేవా కార్యక్రమాలతో తమ సంస్థ అనుసం ధానం నిరంతరం సమాజం కోసం కృషి చేస్తుందని తెలి పారు.ఈ కార్యక్ర మంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయి బాబు, ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్, ఈ.సి మెం బెర్స్ యం.వి సుజాత రెడ్డి, చందా జగన్ మోహన్, ప్రశాంత్ , నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మానాల మోహన్ రెడ్డి**

**సూర్య కమ్మర్ పల్లి,**

కమ్మర్ పల్లి మండలం అమీర్ నగర్ లో ఐకేపీ సెంటర్ నర్సాపూర్ మరియు కోన సముందర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను తీసుకోవాలని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యం రేటు రూ.2,389,బి గ్రేడ్ కు రూ 2,369 ప్రభుత్వం మద్దతు ధరను అందిస్తుందని తెలిపారు.సంచులు మరియు లారీల కోసం రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి,ఏఎంసీ డైరెక్టర్ జైడి మధులత శ్రీనివాస్, రాములు నాయక్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్,గోపిడి లింగారెడ్డి,నూకల బుచ్చి మల్లయ్య, కొమ్ముల రాజేందర్,భూమారెడ్డి, గంగారెడ్డి,పుప్పాల నర్సయ్య,సంజీవ్, గణేష్,రాకేష్,సామ మహేందర్,సామ భూమారెడ్డి,చెంగల అశోక్,ఐకేపీ సీసీ లు పీరియా,రవి,పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్,బాబూరావు,కార్యదర్శి కార్తీక్, మాజీ చైర్మన్ బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

**సూర్య రెంజల్**



తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంత మైనటువంటి కందకుర్తి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని కందకుర్తి శివారులో ఇరు రాష్ట్రాల మధ్య అక్రమంగా వరి ధాన్యం రవాణా జరగకుండా ఉండేందుకై జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెక్పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం

**సూర్య బాన్సువాడ రూరల్**



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షుడి ఎంపికలో భాగంగా బాన్సువాడలో "సంఘట న్ సృజన్ అభియాన్" కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్ పాల్ ఖరోలా మాట్లాడుతూ,ఏఐసిసి అధ్యక్షులుమల్లికార్జున ఖర్గే ,ఎంపీ రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులఎన్నిక విధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దాని ప్రకారం కామారెడ్డి జిల్లాకు తాను అబ్జర్వర్గా నియమించబడ్డానని పేర్కొన్నారు.గత ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్న ప్రతి ఒక్కరికి జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు . అర్హులైన వారిని త్వరలోనే పార్టీ నియమించనుందని తెలిపారు.కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్ అశోక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు,డీసీసీబీ మాజీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కాలేఖ్, పీసీసీ కో ఆర్డినేటర్ వరుణ్, అలీబిన్ అబ్దుల్లా, నార్ల సురేష్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం

**సూర్య- నవీపేట్**



మండలంలోని సిరన్ పల్లి గ్రామానికి చెందిన 6వ తరగతి విద్యార్థి అదృశ్యమైనట్లు ఎస్సై తిరుపతి తెలిపినారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. సిరన్ పల్లి గ్రామానికి చెందిన సాయి కుమార్ (13) జన్నేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువు తున్నాడు. రోజు మాదిరి బుధవారం ఉదయం ఇంటి నుంచి పాఠశాలకు బయలుదేరిన సాయికుమార్ సాయంత్రం తిరిగి రాలేదు. పాఠశాలకు వెళ్లి విచారి ంచగా పాఠశాల అయిపోగానే తోటి విద్యార్థులతో బయలుదేరాడని తెలిపారు. విద్యార్థి కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. గురువారం విద్యార్థి పెద్దమ్మ ఎత్తరి సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. సాయికుమార్ ఎరుపు రంగు స్కూల్ డ్రెస్ ధరించాడని ఎవరికైనా అతడి ఆచూకీ తెలిస్తే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపాలని ఎస్సై పేర్కొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని మదన్ పల్లి గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిం ది.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారులు డాక్టర్ ఉమామ సహేర్,డాక్టర్ కిరణ్ దేశ్పాండే మాట్లాడు తూ పాడిరైతులు తప్పకుండా ఈ టీకాలను వినియోగించుకోవాలని తెలి పారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఎంతో ఉపయోగపడతా యని,అలాగే ప్రతి సంవత్సరం రెండు సార్లు ఈ టీకాలను వినియోగిం చుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వినీత,కళ్యాణి, అహ్మద్ పాషా,శ్యామల, గంగాధర్,పుష్ప ,సికిందర్, గోపాల మిత్ర సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్ర ఆసుపత్రికి నోటీసులు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడిలో గల శ్రీ చక్ర హాస్పిటల్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శివాజీ నగర్ కు చెందిన దాసరి కిషన్,దాసరి నాగమణి, దాసరి వంశీ లు గడ్డిమందు తాగి ఆత్మహత్యా యత్నం చేసుకున్న ఘటనలో, ముగ్గురికి శ్రీ చక్ర హాస్పిటల్ లో చికిత్స అందించారు.చికిత్స పొందుతూ కిషన్ మృతి చెందాడు. అయితే,ముగ్గురు అడ్మిట్ అయిన విషయం,కిషన్ మృతి చెందిన విషయం గురించి హాస్పిటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వ లేదని, మృతదేహాన్ని పోస్టు మార్టం లేకుండా కుటుంబీకులకు అప్పగించా రని, మెడికో లీగల్ నిబం ధనలు పాటించలేదని రెండవ టౌన్ ఎస్ హెచ్ ఓ సయ్యద్ ముజాహీ ద్ తెలిపారు.ఈ విషయంలో హాస్పిటల్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# బీసీ బంద్‌కు అందరి మద్దతు అఖిలపక్ష పార్టీల మద్దతు

**- జై కొట్టిన పార్టీలు, సంఘాలు -డాక్టర్లు, న్యాయవాదులు, జర్నలిస్టుల మద్దతు -బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ విజయవంతం**

**- బంద్ విజయానికి కార్యాచరణ సిద్ధం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు ఈనెల 18న తలపెట్టిన బిసి బంద్ కు కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, టిడిపి, సీపీఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా, ఎమ్ఐఎం పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు, డాక్టర్లు, లాయర్లు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, బీసీ సంఘాలు, గంజి వర్తక సంఘం, దద్వాయి సంఘం, మర్చంట్ అసోసియేషన్ అసోసియేషన్, సిల్వర్ అండ్ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, బట్టల దుకాణాల అసోసియేషన్, విద్యాసంస్థలు, విద్యార్థి సంఘాలు, కిరాణా దుకాణం అసోసియేషన్ అన్ని మూకుమ్మడిగా బిసి బంద్ కు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గీతా భవన్ లో గురువారం సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ అన్ని సంఘాలు ప్రత్యక్షంగా బంద్ లో పాల్గొంటామని బీసీ జేఏసీకి హామీ ఇచ్చాయి, ప్రజాస్వామ్య బద్దంగా శాంతియుతంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. వక్తలు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం అమలు జరిగే వరకూ శాంతి ఉద్యమం చేస్తామని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటం లోను తెలంగాణ ఉద్యమ సమయం లోనే గాక నేటి వరకు ప్రతి సందర్భంలోనూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఏకరువు పెట్టారు. సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ను ఎలా కల్పించారో అదే పద్ధతిలో బీసీ రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా పద్ధతిలో బీసీలకు 60 శాతం వాటా దక్కవలసిందేనని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈడబ్ల్యూ



ఎస్ ఎవరు అడగకున్నా 10 శాతం రిజర్వేషన్ అమలు చేశారని, బీసీలు రిజర్వేషన్ పెంపును కోరుతున్న రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. తమ బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నందుకు బదులుగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో వర్గీకరణ జరగాల్సిందేనని తాము సైతం కోర్టుకు పోతామని కుక్క కాటుకు చెప్పు దెబ్బల జవాబు ఇస్తామని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోటాలో ఉన్న పది శాతం ఎవరిదని ప్రశ్నించారు. ఆది జనరల్ కోట నుండి ఇచ్చారని ఆ జెనరల్ కోటాలో బహుజనల వాటా తొమ్మిది శాతం ఉందని స్పష్టం చేశారు. ఆ ఈడబ్ల్యూఎస్ 9% వాటాను బహుజనులకు పంచాల్సిందేనని తేల్చిచెప్పారు. 10% ఈడబ్ల్యూఎస్ కు రిజర్వేషన్ ఇవ్వడం వల్ల జనరల్ కోటాలో తమ బహుజనులు 9% వాటా కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ వాటా బహుజనులది కాదు అనే దమ్ము ఎవరికైనా ఉందా అని సవాల్ విసిరారు. జనరల్ కోట 50% నుండి 40 శాతం తగ్గించడం బహుజనుల హక్కులను కాలరాయడం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ పోతనకర్ లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ బొబ్బిలి నరసయ్య టిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ చెడిపి చైర్మన్ దాదన్న గారి విఠల్రావు , బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, సిపిఐ జిల్లా నగర కార్యదర్శి ఓమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంతా నగర కార్యదర్శి సుధాకర్, బిసి రాజ్యాధికార పార్టీ నాయకులు గంగాధర్, ఎంఐఎం నాయకులు పాష, టిడిపి నాయకులు కోయాడి నర్సింలు, పి.ఎం.పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పులగం మోహన్, డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ విశాల్, బార్ అసోసియేషన్ నాయకులు శ్యామ్, మేరు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతరావు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎనుగందల మురళి, జర్నలిస్ట్ ఫోరం నాయకులు జమాల్పూర్ గణేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాకాల నర్సింలు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, గాయత్రి విశ్వకర్మ వడ్రంగి సంఘం అధ్యక్షులు కే సంజీవ్, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆదే ప్రవీణ్, వంజరి సంఘం జిల్లా నాయకులు మాస్టర్ శంకర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారా గౌడ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవతే ప్రతాప్, బిసి ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు భూస శంకర్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఎండల ప్రదీప్, జేఏసీ కమిటీ నాయకులు చింతకాయల రాజు, జర్నలిస్టులు పంచారెడ్డి శ్రీకాంత్, రవీందర్ గౌడ్, చత్రపతి శివాజీ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు, బీసీ జేఏసీ నాయకులు ఐలాపూర్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ కమిషనరేటు పరిధిలోని విధ్యార్థిని, విధ్యార్థులకు, యువతకు ఔత్సాహిక వీడియోగ్రాఫర్లకు,ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

**- పోలీస్ కమీషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డేలి" సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడా నికి నిజామాబాద్, ఆర్మూర్ . బోధన్ డివిజన్ పరిధిలోని ఆసక్తి గల యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్లు ముందుకు రావాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య తెలిపారు.ఇందులో భాగంగా



2024 అక్టోబర్ నుండి 2025 అక్టోబర్ వరకు అత్యవసర సమయాల్లో పోలీసు లు సేవలు, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల విధులు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల నిషేదంలో పోలీసుల కృషి, ఇతర సామాజిక రుగ్మతలు మొదలగు పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో ప్రతిభను తెలిసే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి ( 3 నిమిషాలు )గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈ నెల 24 తేదీ సాయంత్రంలోగా కమిషనరేటు పోలీస్ కార్యాల యంలోని పోలీస్ పి.ఆర్.ఓ కి అందజేయాల న్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించ కూడదు. 10 x 8 సైజ్ ఫోటోలను షార్ట్ ఫిలింను, పెన్ డ్రైవ్ (Pendrive)లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయాలని, కమిషనరేటు స్థాయిలో ఎంపిక అయిన మూడు షార్ట్ ఫిలిం లను, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల గురించి రాష్ట్ర డి.జి.పి. ఆఫీస్, హైదరాబాద్ కు పంపించడం జరగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 94400-01827 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫామ్6,7,8 దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించిన సీఈవో సుదర్శన్ రెడ్డి

**- వీడియో కాన్ఫరెన్స్ లో సి ఈ ఓ**

**సూర్య కామారెడ్డి జిల్లా**

పెండింగ్ ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఎలక్షన్ సిఇఓ సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి సిఇఓ తెలంగాణ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, బిఎల్ఓ లకు గుర్తింపు కార్డుల పంపిణీ, నూతన ఓటర్లకు ఎపిక్ కార్డ్ ల పంపిణీ, 100 సంవత్సరాల పై బడిన ఓటర్ల పరిశీలన చెయ్యాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోని బిఎల్ఓ లకు




ఐడి కార్డ్ ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, నూతన ఎపిక్ కార్డులను పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఫామ్ 6,7,8 ల డిస్పోజల్ జిల్లాలో 259 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరిస్తున్నామని, 100 సంవత్సరంపైబడి 106 మంది జిల్లాలో ఉన్నారని, వారిలో చనిపోయిన వారి గుర్తింపు మరియు మిగతా వారి వయస్సు ధృవీకరణను పరిశీలిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్ స్టేషన్‌లో టౌన్ బ్రేకర్ ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన టౌన్ బ్రేకర్ ను ఎస్ ఈ శ్రావణ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. వినియోగదారులు ఏదైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి వివరించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ కళ్యాణ చక్రవర్తి, ఏడి సుదర్శన్ రెడ్డి, ఏఈ బాలాజీ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమావేశం

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతిగతిన ఇండ్లు పూర్తయ్యేలా చర్యలు చేపట్టేవిదంగా అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శుల కు ఎంపీడీవో నరేష్ ఆదేశించారు. ఆయన గురువారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు,పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే ఐకెపి సెల్ఫ్ హెల్ప్ గ్రూపు నుండి లక్ష రూపాయలు మంజూరు చేయిస్తామన్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ఇండ్లు మంజురైన లబ్ధిదారులకు మార్కౌట్ ఇచ్చి ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయించాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీఓ మలహరి,వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన డిపిఆర్ఓ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా నూతన డిపిఆర్ఓ గాతిరుమల నియామకమైన బి.తిరుమల గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేమో అందజేసి డిపిఆర్ఓ బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందజేయడంలో వివిధ ప్రచార మాధ్యమాలతో సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదిలాబాద్ జిల్లా డిపిఆర్ఓగా విధులు నిర్వహి స్తూ కామారెడ్డి జిల్లా డిపిఆర్ఓ గా ఆమె బదిలీపై వచ్చారు.

# టేబుల్ టెన్నిస్ కు ఎంపికైన గురుకుల విద్యార్థినులు

**సూర్య మాక్లూర్**



రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు మాక్లూర్ మండలం దాస్ నగర్ మహాత్మా జ్యోతిభాపులే గురుకుల విద్యార్థినులు అండర్ 19 జిల్లా స్థాయి విభాగంలో ప్రతిభ కనబర్చి,రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థినులు మహేశ్వరి,అక్షయ,ప్రశాంతి,స్పందన లు ఎంపికయ్యారు.అటు చదువులలోనూ ఇటు ఆటలలోనూ ప్రతిభ కనభరుస్తున్న క్రీడాకారులు,ఈ నెల చివరన జరిగే రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ప్రతిభ చాటాలని కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అభినందించారు.

# రెవెన్యూ పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

యుద్ధ ప్రాతిపదికన రెవిన్యూ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ లో ఉన్న భూ భారతీయ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, కలెక్టర్ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, వివిధ సర్టిఫికెట్ జారీ, ఇసుక, మట్టి అక్రమ రవాణా, ప్రభుత్వ భూముల సర్వే, రేషన్ కార్డుల పంపిణీ తదితర 16 అంశాలు రివ్యూ చేసి వాటి పరిష్కారానికి ఆదేశాలను చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాలు అత్యధిక ప్రాధాన్యత కలిగి ఉంటాయని జిల్లాలో పెండింగ్లో ఉన్న రెవెన్యూ సమస్యలన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అన్నారు. భూభారతి చట్టంననుసరించి నిర్వహించిన రెవెన్యూ సంస్థల ద్వారా స్వీకరించి



పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, ప్రభుత్వ ఆదేశాలు రాగానే సాదా బై నామాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొత్తగా గ్రామపాలన అధికారులు కూడా వచ్చారు కాబట్టి మానవ వనరులకు ఇబ్బంది లేదని అన్నారు. అదేవిధంగా శిక్షణ లైసెన్స్ సర్వేయర్లు కూడా అందుబాటులో ఉన్నారు వారి సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. కులము, ఆదాయం ఇతర సర్టిఫికెట్లను నిర్ణీత సమయంలో గా ప్రజలకు అందించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

వివిధ మండలాల్లో పెండింగ్లో ఉన్న రెవెన్యూ ఫారెస్ట్ భూముల వివాదాలను ఫారెస్ట్ అధికారులతో కలిసి పరిష్కరించాలని అన్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులలో అత్యధిక దరఖాస్తులు రెవెన్యూ శాఖలోనే ఉన్నాయని వాటితోపాటు ముఖ్య మంత్రి ప్రజావాణి కార్య కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్య తనివ్వాలని అన్నారు. ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ ల్యాండ్ సర్వే చేపట్టాలని, రేషన్ కార్డుల పంపిణీ కి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఇసుక, మొరం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ , డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎడి సర్వే ల్యాండ్, అన్ని మండలాలతో తాసి ల్దార్లు, కలెక్టరేట్ సూపరెంటిండెంట్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, బైక్ దొంగల ముఠా అరెస్ట్..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్ జిల్లాలో వాహనాలు దొంగతనాలు చేసి ఫేక్ నంబర్ ప్లేట్లతో జగిత్యాల్ జిల్లాలో అమ్మకాలు చేసే ముఠాలో ఇద్దరు సభ్యులను సీసీఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.వారి వద్ద నుంచి వాహనాలను స్వాధీనం చేసుకోగా కీలక సూత్రదారులైన ముగ్గురి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తీగ లాగితే డొంక కదిలినట్లు ఇటీవల జగిత్యాల జిల్లాలో ఒక ఆటోకు స్థానిక పోలీసులు ఫైన్ వేశారు. అయితే ఫైన్ మాత్రం కామారెడ్డి జిల్లా వాసికి వచ్చింది. సదరు ఆటో యజమాని తాను ఎన్నడు జగిత్యాల్ జిల్లాలో తిరిగింది లేదు, తాను ఎలా ఫైన్ కట్టేదని పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య సీసీఎస్ టీం ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించారు. సీపీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ కత్రోజు నాగేంద్రచారి, సిఐలు సాయినాథ్, సురేష్, ఎస్సై గోవింద్, సిబ్బంది ఆధ్వర్యంలో కేసును



చేదించినట్లు పోలీసు కమిషనర్ గురువారం సాయిచైతన్య తెలిపారు. నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ కార్యాలయంలో పోలీసు కమిషనర్ సాయి చైతన్య విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీసీఎస్ టీం ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఆటోనగర్ కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఫాజిల్, ఆటో నగర్ కు చెందిన ఎలక్ట్రిషియన్ గా పని చేసే మహ్మద్ నవాజ్ లను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నిజామాబాద్ నగరంలోని ఆటోనగర్ కు చెందిన షేక్ ఆలీ, ఆలీంలతో పాటు పీఎంపీ వైద్యుడిగా పని చేస్తున్న ఆటోనగర్ కు చెందిన మహ్మద్ వాహిద్ పాషాలతో కలిసి నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, ముథోల్ జిల్లాలో ఆటోలో, బైక్ లు దొంగతనాలకు పాల్పడినట్లు షేక్ లు ఫాజిల్, మహ్మద్ నవాజ్ లు సీసీఎస్ పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు. వారిచ్చిన సమాచారంతో వాటిని అమ్మిన జగిత్యాల్ జిల్లాలో, కోరుట్లలో 9 ఆటోలో, మూడు మోటార్ సైకిళ్ళను రికవరి చేశారు.

ఇందులో ఫాజిల్, నవాజ్ లను అరెస్టు చేయగా షేక్ ఆలీ, ఆలీం, మహ్మద్ వాహిద్ పరారీలో ఉన్నారని తెలిపారు. లు సంబంధిత ఆటోలో, బైక్ లను కొనుగోలు చేసిన జగిత్యాల్ జిల్లా కోరుట్ల మండలం బెండపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ ఇలియాస్ ల ద్వారా వాహనాలను రికవరి చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4 ఆటోలో, 3 మోటార్ సైకిళ్ళ అడ్రస్ లు లభించాయని వాటిని ఆయా పోలీస్ స్టేషన్ లకు అప్పగిస్తామని సీసీఎస్ ఏసీపీ తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధానంగా దొంగతనాలు చేసిన వాహనాలను షేక్ నంబరతో విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ముఠాను పట్టుకోవడంలో సీసీఎస్ టీం పని తీరును నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి, సిఐలు సాయినాథ్, సురేష్, ఎస్సై నారాయణ, కానిస్టేబుళ్ళు ఉన్నారు.





# మున్నూరు కాపు విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ అందించిన ఆకుల శ్రీనివాస్ పటేల్

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ట్రస్ట్ చైర్మన్ గంప చంద్రమోహన్ పటేల్**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో మున్నూరు కాపు కుల బంధువుల పిల్లలకు 10వ తరగ తిలో 12వ తరగతిలో 80% పైన వచ్చినటువంటి విద్యార్థులకు మున్నూ రు కాపు ట్రస్ట్ భవన్ హైదరాబాద్ నుండి ప్రతి సంవత్సరము మెరిట్ స్కాలర్షిప్స్ అందజేయడం జరుగుతుంది 2024-2025 సంవత్సరానికి గాను సుమారు వంద మందికి స్కాలర్షిప్స్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ గంప చంద్రమోహన్ పటేల్ చేతుల మీదుగా గురువారం రోజున ప్రతి ఒక్కరికి చెక్కులు అందజేశారు , 10వ తరగతి విద్యార్థులకు 1800, మరియు 12వ తరగతి విద్యార్థులకు 2,000 చొప్పున అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటి ఆంజనేయులు మహిళా సంఘం ప్రతినిధి బాజీ లలిత ఇప్పుడు దొండ రవి కాసర్ల రవీందర్ తోట భూమన్న శ్రీనివాస్ నర్సింహులు గోవర్ధన్ పంతులు శ్రీనివాస్ హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు

# పనిచేసే కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**- ఏఐ సీసీ కార్యదర్శి రాజ్ పాల్ సింగ్ కరోల**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్ష ఎంపిక సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి జిల్లా అబ్జర్వర్ రాజ్ పాల్ సింగ్ కరోల ని గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసినారు. అనంతరం ఏఐసిసి అబ్జర్వర్ మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తకు సముచిత న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో అందరి అభిప్రాయ సేకరణ తీసుకొని మరియు అన్ని వర్గాల సూచనల మేరకు అభ్యర్థి ఎంపిక జరుగు తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి సదాశివ నగర్ మాజీ ఎంపీపీ కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు. మాజీ ఎంపిటిసి షీలా సాగర్. మాజీ ఎంపిటిసి తాటి మెడికల్ రాజు. మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి నాయక్. మాజీ వార్డు సభ్యులు అమ్ బాయి ప్రసాద్. వడ్ల లక్ష్మీరాజం. బెస్త రాము లు. నర్సారెడ్డి. మరియు రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం పచ్చల నడుకుల గ్రామంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ సంజీవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సై సంజీవ్ విద్యార్థులకు కల్తీకల్లు రోడ్డు భద్రత పలు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు తెలియజేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లరాదని, మహిళల రక్షణ కోసం షీ టీం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, మొబైల్ దొంగిలించినప్పుడు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసుకోవచ్చని అత్యవసర ఎమర్జెన్సీ సేవల కోసం డయల్100 ఉపయోగించుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితాన్ని సన్మార్గంలో ఉంచుకోవాలని సూచించారు. అందరూ అన్నద మ్ముల శాంతియుతంగా కలిసిమెలిసి జీవించి చట్టానికి విరుద్ధంగా ప్రవర్తి ంచకుండా ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లలో సామాజిక వేడుకలను మరింత బలోపేతం చేయాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది.**

అంగన్వాడీలలో జరిగే సామాజిక వేదికలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మహిళా మరియు శిశు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు ఈ పోషక మాసం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన పోషకమాసం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం రోజూ తినే ఆహారంలో చక్కెర, ఆయిల్ మరియు ఉప్పు స్థాయిలను తగ్గించి వాడుకోవాలని సూచించారు. అంగన్వాడిలలో నిర్వహించే సామాజిక వేడుకలను మరింత బలోపేతంగా నిర్వహించాలని సూచించారు. వీటి ద్వారా కమ్యూనిటీలో అవగాహన తీసుకురాగలమని చెప్పారు. క్షేత్రస్థాయిలో గర్భిణీలకు , బాలింతకు అంగన్వాడి కేంద్రం కేంద్రాలలో సరైన పోషక పోషక విలువలు కలిగిన



ఆహారం అందించాలని సూచించారు. జిల్లాలో లోప పోషణ స్థాయిని తగ్గించాలని ఈ కార్యక్రమంలో తెలిపారు. జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం రెగ్యులర్ గా అందించి గర్భిణీస్త్రీలు, బాలింతలలో ఎనీమియా తగ్గించి అనీమియా రహిత భారత్ గా మార్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ గారి చేతుల మీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నపాసన నిర్వహించడం జరిగింది. అనంతరం ఆరోగ్యలక్ష్మిలో రెగ్యులర్ అటెండెన్స్ ఉన్న గర్భిణీకి, నార్మల్ డెలివరీ అయి పూర్తి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిల్డ్రన్ హోమ్ చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమం చివరలో అంగన్వాడి టీచర్ల చేత నిర్వహించబడిన పోషకాహార ప్రదర్శనను జిల్లా కలెక్టర్ వీక్షించారు మరియు ఈ పోషకాహారాలను జిల్లా కలెక్టర్ రుచి చూసారు. ఈ పోషకాహార ప్రదర్శనలో చిరుధాన్యాలతో చేసిన పోషకాలు ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ప్రోగ్రాం ఆఫీసర్ యమిమ, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, సీడీపిఓ లు, అంగన్వాడీ సువర్వైజర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.



